
# అమ్మాయి నచ్చింది

ఎన్.శివనాగేశ్వరరావు




"మంచి సంబంధం. ఎటొచ్చీ అమ్మాయిది పల్లెటూరు అన్న విషయం సరిపెట్టుకోగలిగితే ఈ సంబంధం ఖాయమైనట్టే!" చెప్పాడు పరమేశ్వర శాస్త్రి.

"నువ్వు అలాగే చెప్తావులేవయ్యా శాస్త్రీ! ఇప్పటికి పాతిక సంబంధాలు చూపించి ఉంటావు. మావాడికి ఒక్కటీ నచ్చలేదు. అమెరికా అమ్మాయిలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న అమ్మాయిలే మావాడికి నచ్చనప్పుడు, ఒక పల్లెటూరి అమ్మాయి నచ్చుతుందా! నాకు నమ్మకం లేదు" తేలిగ్గా తీసిపారేశాడు శంకర్రావు.

"అలా నిరాశపడితే పెళ్ళి ఎలా జరుగుతుందండీ! మనకు నమ్మకం ఉండాలి. అదే బంధం ఏర్పరుస్తుంది" ధైర్యం చెప్పాడు శాస్త్రి.

"నీవు కమీషన్ కోసం ఎన్నయినా చెప్తావు. నాకైతే నమ్మకం లేదు. ఇక నుంచి సంబంధాల విషయం నీవు మా భార్యాభర్తలతో చెప్పనక్కరలేదు. డైరెక్ట్‌గా మావాడికి చెప్పు. పెళ్ళిచూపుల కార్యక్రమానికి కూడా మేం రాము. వాడే చూసుకుని సెలక్ట్ చేసుకుంటాడు. మేము పెళ్ళికి మాత్రం వచ్చి అక్షింతలు వేస్తాము" తేల్చి చెప్పేసాడు శంకర్రావు.

"అయితే అబ్బాయిని పిలవండి. అతగాడితోనే మాట్లాడతాను" పట్టువీడలేదు శాస్త్రి.

"శ్రీధర్‌శాస్త్రిగారు వచ్చారు" పిలిచాడు శంకర్రావు.

రెండు నిముషాలకు బయటకు వచ్చాడు శ్రీధర్. మనిషి పొడగరి. బలంగా, ఆరోగ్యంగా ఉన్నాడు. చూడగానే అందగాడు అని అనుకోకుండా ఎవరూ ఉండలేరు.

"నమస్కారం శాస్త్రిగారూ!" శ్రీధర్ వచ్చి వాళ్ళకు ఎదురుగా సోఫాలో కూర్చున్నాడు.

"చూడబ్బాయ్! నీకు సంబంధాలు చూసి, చూసి నాన్నగారు విసిగిపోయినట్లున్నారు. అయినా నేను వదిలేది లేదు. ఒక బ్రహ్మాండమైన సంబంధం చూసాను. అమ్మాయిది చిలకలపల్లి" అని చెప్పాడు.

"చిలకలపల్లి అంటే పల్లెటూరనుకుంటాను" అన్నాడు శ్రీధర్.

'నేను ముందే చెప్పానా' అన్నట్లు శాస్త్రివంక చూసాడు శంకర్రావు.

'మీరు ఉండండి. అంతా నేను చూసుకుంటానుగా' అన్నట్లు శాస్త్రి, శంకర్రావు వంక భరోసాగా చూసి "పల్లెటూరేగానీ అమ్మాయివాళ్ళు బాగా ఉన్నవారు. అమ్మాయి పట్నంలో డిగ్రీవరకూ చదివింది. వాళ్ళ తండ్రి జానకిరామయ్యగారికి పాతిక ఎకరాల పొలం వుంది. పేరుమోసిన రైతు. అంతకుమించి రాజకీయ పలుకుబడి ఉంది. అమ్మాయి బంగారు బొమ్మ. ఒకసారి చూసావంటే వదలవు" ఊదరగొట్టేసాడు శాస్త్రి.

"ఫోటో తెచ్చారా?" ఎన్నో సంబంధాలు చూసిన అనుభవంతో అడిగాడు శ్రీధర్.

"ఫోటో ముందుగా ఇస్తే వాళ్ళకు అచ్చిరాలేదుట. అందుకే డైరక్ట్‌గా వచ్చి అమ్మాయిని చూసుకోమని చెప్పారు" విషయం వెల్లడించాడు శాస్త్రి.

"అయితే అడ్రస్ ఇచ్చి వెళ్ళండి. వెళ్ళిచూసి వస్తాం" చెప్పాడు శ్రీధర్.

"శ్రీధర్ ముందే చెబుతున్నాను. మేం మాత్రం రాము. నువ్వు ఒక్కడివే వెళ్తావో, శాస్త్రిగారిని తోడు తీసుకువెళ్తావో నీ ఇష్టం. నీకు అమ్మాయి నచ్చితే అప్పుడు మేము వెళ్ళి మిగిలిన విషయాలు మాట్లాడి వస్తాము" చెప్పాడు శంకర్రావు.

"అలా అంటే ఎలా డాడీ!" అన్నాడు శ్రీధర్.

"అంతేరా! ఎన్ని సంబంధాలు చూసినా నీకు నచ్చవు. మాకు సహనం నశించింది. ఇక మమ్మల్ని ఇబ్బంది పెట్టకు" అన్నాడు శంకర్రావు.

అంతలో అక్కడకు వచ్చిన అన్నపూర్ణమ్మ "ఈసారికి మీ నాన్న చెప్పినట్లు చేసి చూడు శ్రీధర్! అలాగైనా కలిసివస్తుందేమో చూద్దాం" అంది.

"సరే మీ ఇష్టం" అన్నాడు శ్రీధర్.

"ఏం నాయనా! నేను తోడు రానా?" అడిగాడు శాస్త్రి.

"వద్దు. నేను ఒంటరిగానే వెళ్తాను" చెప్పాడు శ్రీధర్.

"శుభం" శాస్త్రి కాఫీ తాగి శంకర్రావు ఇచ్చిన రెండు వందలు తీసుకుని వెళ్ళిపోయాడు.

శ్రీధర్ ఖరగ్‌పూర్‌లో ఐ.ఐ.టి. చేసాడు. ఆ తరువాత హైదరాబాద్‌లో మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చింది. జీతం యాభైవేలు పైచిలుకు. మనిషి అందగాడు, మంచి ఉద్యోగం కాబట్టి చాలా సంబంధాలు వచ్చాయి. అయితే అవేవీ శ్రీధర్‌కి నచ్చలేదు. అతని తల్లిదండ్రులు విసిగిపోయారుగాని, శ్రీధర్ మాత్రం జీవితాంతం తోడు ఉండే అర్ధాంగి విషయంలో రాజీపడదలుచుకోలేదు.

తను వివాహం చేసుకునే అమ్మాయి సహజసిద్ధమైన అందంతో ఉండాలన్నది శ్రీధర్ కోరిక. పెళ్ళిచూపులకు వెళ్ళినప్పుడు ఏ అమ్మాయిని చూసినా అరచేతి మందం మేకప్‌తో కనిపిస్తున్నారేగాని, సహజ సౌందర్యంతో ఎవరూ తారసపడలేదు.

అసలు అటువంటి అమ్మాయి తారసపడుతుందా? అని శ్రీధర్ సందేహిస్తుండగా, ఒక మిత్రుడు "శ్రీధర్! అటువంటి సహజ సౌందర్యవంతులు కావాలంటే పల్లెటూరి సంబంధం బెస్ట్. అక్కడ నేచురల్ బ్యూటీస్ ఉంటారు. ప్రయత్నించు" అని చెప్పాడు.

శ్రీధర్‌కా సలహా సమంజసంగానే అనిపించింది.

అదే సమయానికి శాస్త్రి వచ్చి చిలకలపల్లి అమ్మాయి గురించి చెప్పడంతో శ్రీధర్‌కి ఒకసారి ఆ పల్లెటూరి అమ్మాయిని చూడాలనిపించింది.

ఆదివారం సెలవుకావడంతో శ్రీధర్ చిలకలపల్లి బయలుదేరాడు. చెప్పినట్లుగానే శంకర్రావుగాని, అన్నపూర్ణగాని శ్రీధర్ వెంట బయలుదేరలేదు.

శంకర్రావు మాత్రం చిలకలపల్లికి ఫోన్‌చేసి జానకిరామయ్యతో "మీ అమ్మాయిని చూడ్డానికి మా అబ్బాయి బయలుదేరుతున్నాడు. వేరే పనివలన మేం రాలేకపోతున్నాము. ఏమీ అనుకోకండి" అని చెప్పాడు.

శ్రీధర్ ఒంటరిగానే బయలుదేరిపోయాడు. 'బెస్టాఫ్‌లక్' చెప్పారు తల్లిదండ్రులు.



శ్రీధర్ రైల్వేస్టేషన్ చేరుకుని పాసింజర్ రైలు ఎక్కాడు. రైలు కదిలింది. శ్రీధర్ చూడబోతున్న అమ్మాయి గురించి ఆలోచించాడు. శాస్త్రిగారు అమ్మాయి డిగ్రీ చదివిందని చెప్పారు కాబట్టి అమ్మాయి అందంగా ఉంటే పల్లెటూరయినా పట్టించుకోకుండా ఆ సంబంధం ఖాయం చేసుకోవాలని భావించాడు శ్రీధర్.

పాసింజర్ రైలు ప్రతి స్టేషన్‌లో ఆగుతున్నది. శ్రీధర్‌కా ప్రయాణం పరమబోరుగా అనిపించింది.

గంటన్నర ప్రయాణం తరువాత "చిలకలపల్లికి ఇంకా ఎన్ని హాల్టులున్నాయి?" శ్రీధర్ తనకి ఎదురుగా ఉన్న దంపతులను అడిగాడు.

"అయిదారు హాల్టులుంటాయి!" చెప్పాడా పల్లెటూరి ఆసామీ.

అతని భార్య కాబోలు "చుట్టాలింటికి వెళ్తున్నావా బాబూ!" అని పలకరించింది.

"పెళ్ళిచూపులకు" అని చెప్పడానికి సిగ్గుపడిన శ్రీధర్ "అవును. చుట్టాలింటికే" అని బదులు పలికాడు.

"పెళ్ళయిందా?" ఆరాతీసాడామె భర్త.

"ఇంకాలేదు" చెప్పాడు శ్రీధర్.

"సంబంధాలు చూడటం లేదా?" మరో ప్రశ్న సంధించాడు పల్లెటూరి ఆసామి.

"సంబంధం కుదిరింది. ముహూర్తాలు పెట్టుకోవాలి" అతని గొడవ వదిలించుకోవడానికి అబద్ధం చెప్పాడు శ్రీధర్. అతని భార్య ముసిముసి నవ్వులు నవ్వుతూ "ఏ ఊరి పిల్ల" అని అడిగింది.

"విశాఖపట్నం" చెప్పాడు శ్రీధర్.

పాసింజర్ రైలు రాళ్ళపల్లి స్టేషన్ దాటింది. "వచ్చేదే చిలకలపల్లి" చెప్పాడు ఎదురుసీటాయన. వచ్చే స్టేషన్‌లో దిగడానికి అలర్ట్ అయ్యాడు శ్రీధర్.

రైలు చిలకలపల్లి స్టేషన్‌లో ఆగింది. క్రిందికి దిగాడు శ్రీధర్.

అది చిన్న రైల్వే స్టేషన్. ఎందుకో తెలీదుగాని శ్రీధర్‌కి చిత్రమైన అనుభూతి కలిగింది.

"ఈ సంబంధం కుదిరితే అప్పుడప్పుడూ ఈ ఊరు రావలసి వస్తుంది" అనుకున్నాడు.

అతనితోపాటు నలుగురైదుగురు రైలు దిగారు. శ్రీధర్ స్టేషన్ బయటకు వచ్చాడు. ఆటోల్లాంటివేం కానరాలేదు. ఒక రిక్షాబండి. ఒక ఎడ్లబండి మాత్రం కనిపించాయి.

అతను రిక్షావాడితో మాట్లాడబోతుండగా ఒక వ్యక్తి అతన్ని సమీపించాడు. పంచెకట్టు, ముతక చొక్కాతో కనిపించాడు.

"బాబుగారూ! తమరొచ్చింది జానకిరామయ్య గారింటికేనాండి?" అని అడిగాడు.

"అవును" బదులిచ్చాడు శ్రీధర్.

"దండాలు బాబుగారూ! నా పేరు పోలయ్య. జానకిరామయ్యగారింట్లో పాలేరునండీ! తమర్ని తీసుకుపోవడానికే ఎడ్లబండి తెచ్చాను. పదండి పోదాం" అన్నాడు.

"ఎడ్లబండా!" నోరుతెరిచాడు శ్రీధర్.

అంతలో ఎడ్లబండిని నడిపిస్తూ ఒక అమ్మాయి అక్కడికి వచ్చింది. ఎడ్లబండి మీదనుంచి చలాకీగా క్రిందకు దూకి "దండాలు బాబుగారూ! నా పేరు చిలకమ్మ. కొందరు చిలకా! అని కూడా పిలుస్తారు" అని అందంగా సిగ్గుపడింది.

ఆ అమ్మాయి వంక చూసిన శ్రీధర్ కళ్ళు సంభ్రమంతో విప్పారాయి.

ఆ అమ్మాయికి ఇరవై ఏళ్ళు మించవు. లంగా, ఓణీ వేసుకుంది. కోలముఖం, విశాలనయనాలు, లేత చెక్కిళ్ళు, ఎర్రటి పెదవులు, నవ్వితే మెరిసే పలువరుస, సమున్నత వక్షద్వయం, సన్నటి నడుము. అన్నింటినీ మించి పొడవాటి వాలుజడ. అది పిరుదులను దాటుతున్నది. బంగారుఛాయతో, సహజ సిద్ధమైన అందంతో, చంద్రబింబంలా మెరిసిపోతున్న ఆ అమ్మాయిని చూడగానే, అంతవరకూ ఏ ఆడపిల్లను చూసినా స్పందించని శ్రీధర్ హృదయం ఒక్కసారిగా తీవ్ర ప్రకంపనలకు లోనయింది.

నుదుటిమీద బొట్టు, మెడలో పూసలదండ, చేతికి మట్టిగాజులు..."ఈ అమ్మాయి సహజమైన అందం ముందు మిస్ ఇండియాలు సైతం బలాదూర్" అనుకున్నాడు శ్రీధర్.

అతను, పోలయ్యవంక తలతిప్పి చూసి "ఎవరీ అమ్మాయి" అని అడిగాడు.

"నాకూతురండి. టేషన్‌కి వత్తానని సంబరపడితే నానే తెచ్చినాను" చెప్పాడు పోలయ్య.

"బండెక్కండి బాబుగోరూ!" అంది చిలకమ్మ. అతనికి మరోసారి ఆమె రూపం పరిశీలనగా చూడాలనిపించింది. బాగుండదని ఊరుకున్నాడు.

"కొంచెం దూరం నడుద్దాం" అన్నాడు. శ్రీధర్‌కి ఎప్పుడూ ఎడ్లబండి ఎక్కిన అనుభవం లేదు. అందుకే ఎక్కడానికి సిగ్గుపడ్డాడు. అది చిలకమ్మ గమనించింది. "అయ్యగోరిల్లు సానాదూరం బాబుగోరూ! మీరు నడవలేరు" అంది.

"అయితే కొంచెం దూరం నడుస్తాను. ఆ తరువాత బండి ఎక్కుతాను" అన్నాడు. పోలయ్య బండెక్కి ఎడ్లను అదిలించి మందుకు నడిపించసాగాడు. చిలకమ్మ శ్రీధర్ ప్రక్కనే నడుస్తూ "మా అమ్మాయిగోరు సానా అదురుట్టవంతురాలు" అంది.

"ఎందుకు?" తలతిప్పి చిలకమ్మ వంక చూసాడు శ్రీధర్. ఎండపడి ఆ అమ్మాయి ముక్కుపుడక తళుక్‌న మెరిసింది.

"ఎందుకేంటి? మీలాంటి అందగాడు, సదూకున్నవాడు దొరకడం మాటలా?" చిలకమ్మ తన పెద్దకళ్ళను మరింత విప్పార్చింది. ఒకమ్మాయి తనను అందగాడినని పొగుడుతుంటే శ్రీధర్‌కి సిగ్గుగా అనిపించింది.

"చిలకలపల్లిలో అందరూ అమ్మాయిలకు చిలక అని పేరు పెట్టుకుంటారా ఏంటి? " నవ్వుతూ అడిగాడు శ్రీధర్.

"అదేంకాదు" బుంగమూతి పెట్టింది చిలకమ్మ.

"అయితే మీ అమ్మాయిగారిపేరేంటి?" అడిగాడు శ్రీధర్.

"శ్రీలేఖ. పేరుకుతగ్గట్టు భలే అందంగా ఉంటుంది" చెప్పింది చిలకమ్మ.

"నీకంటే అందంగా ఉంటుందా?" మనసులోని మాట బయట పెట్టేసాడు శ్రీధర్.


"పొండి బాబుగారూ!" అందంగా సిగ్గుపడింది చిలకమ్మ.

శ్రీధర్ ఎంత ప్రయత్నించినా మనసు చిలకమ్మ చుట్టూనే తిరగాడుతున్నది గాని అమ్మాయిగారి వైపు మరలడం లేదు.

పది నిముషాల నడక తరువాత డొంక రోడ్డు వచ్చింది. "ఈ రోడ్డు అంత బాగుండదు. బండెక్కండి బాబూ! మీ కోసమని ఎత్తుపీట కూడా తెచ్చాను" అంది చిలకమ్మ.

"అదేం పీట?" అడిగాడు శ్రీధర్.

"మీరు బండెక్కడానికి ఈలుగా



## శిల్పాశెట్టి స్టయిల్!

*పొడుగుకాళ్ల సుందరి శిల్పాశెట్టి బహుశా పెళ్లిచేసుకున్న తర్వాత ఇంతగా ఇన్‌స్పయిర్ అయిపోయి, ఓ కార్యక్రమంలో డాన్స్ చేయడం ఇదే మొదటిసారి కావచ్చు అంటున్నారు సినీ జనాలు. సంగతేంటంటారా- 'జర నచ్‌కే దిఖా' టీవీ రియాలిటీ షోకి జడ్జ్‌గా వ్యవహరిస్తున్న శిల్పాశెట్టి కుంద్రా- ఆ ప్రోగ్రామ్ ఫైనల్స్ సందర్భంగా ముజ్రాని చేయాలని నిర్ణయించుకుందిట. సినిమాల్లో ముజ్రా చేయాలంటే 'రేఖ'నే చేయాలనే పేరుంది. అందుకని రేఖలా చేయగలనో లేదో కానీ, ఆ డాన్స్‌ని మాత్రం రేఖకి అంకితం ఇస్తున్నాను- అంటోంది శిల్ప.*

దాన్నికింద వేస్తాను. దానిమీద నుంచి బండెక్కడం సానాసులువు" చెప్పింది చిలకమ్మ.

"థాంక్ గాడ్!" అనుకున్నాడు శ్రీధర్. పోలయ్య బండి ఆపాడు.

చిలకమ్మ ఎడ్లబండిలోంచి ఎత్తు పీట క్రిందకు దించింది. శ్రీధర్ ఆ పీట మీద నుంచి ఎడ్లబండి ఎక్కాడు. చిలకమ్మ ఎత్తుపీట బండిలోకి ఎక్కించి, బండిచక్రం మీద కాలు వేసి చలాకీగా బండిలోకి దూకి కూర్చుంది. ఇద్దరూ కాస్తంత ఎడం, ఎడంగా కూర్చున్నారు.

ఎండపడకుండా ఎడ్లబండికి గూడుకట్టారు. క్రిందమెత్తగా ఉండడానికి గడ్డిపరచి దానిమీద ఈతాకుల చాప వేసారు. ఈతాకు చాప నుంచి వస్తున్న వాసన శ్రీధర్‌కి కొత్తగా అనిపించింది.

బాటకిరుప్రక్కల పచ్చటి చేలు, గట్లవెంట కొబ్బరి చెట్లు ఉన్నాయి.

మేనుతాకుతున్న చల్లటిగాలి శ్రీధర్‌కి హాయిగొలిపింది. 'ప్రకృతి రమణీయంగా ఉంది' అనుకున్నాడు.

పోలయ్య హుషారుగా చెర్నాకోలతో ఎడ్లను అదిలిస్తూ బండిని పరుగు తీయిస్తున్నాడు. గతుకులు వచ్చినప్పుడు చిలకమ్మ మేను వచ్చి శ్రీధర్‌ని తాకసాగింది. ఆ టచింగ్ శ్రీధర్‌కి బాగా నచ్చింది. 'దేవుడా! ఏదైనా మేజిక్ జరిగి ఈ పిల్ల నా భార్య అయితే బావుణ్ణు' అనుకున్నాడు. మరలా అటువంటి ఆలోచనకు సిగ్గుపడ్డాడు.

చిలకమ్మ, శ్రీధర్‌కి వాటర్‌బాటిల్ అందించింది. దాహంగా అనిపించి శ్రీధర్ బాటిల్ మూతతీసి తాగాడు. అతనూహించినట్లు అందులో మంచి నీరు లేదు. చల్లటి కొబ్బరినీళ్ళు ఉన్నాయి. తనపట్ల తీసుకున్న శ్రద్ధకు శ్రీధర్ ముగ్ధుడయ్యాడు.

ఎడ్లమెడలోని మువ్వలు, వాటి పరుగుల కనుగుణంగా కదులుతూ సవ్వడి చేస్తున్నాయి. పట్నంలో హారన్ మోతలకు అలవాటుపడిన శ్రీధర్‌కి ఆ మువ్వలసందడి ముచ్చట గొలిపింది.

"ఒక్కరే వచ్చారు. అమ్మ, నాన్న రాలేదేం?" అడిగింది చిలకమ్మ.

"చాలా సంబంధాలు చూసాము. ఏ అమ్మాయీ నచ్చలేదు. విసిగిపోయి వాళ్ళు రాలేదు" నిజం చెప్పేసాడు శ్రీధర్.

"మీకు విసుగుపుట్టలేదా?" ప్రశ్నించింది చిలకమ్మ.

"తప్పదుగా" చిన్నగా నవ్వాడు.

"ఈ సంబంధం తప్పక ఖాయం అవుతుంది" చిలకమ్మ నవ్వింది.

ఆ నవ్వు చాలాబాగుంది అనుకున్నాడు శ్రీధర్. క్షణక్షణానికి అతనికా అమ్మాయి మీద ఆరాధనాభావం పెరిగిపోసాగింది.

ఎడ్లబండి రథంగా మారిపోతే, శ్రీకృష్ణుడు, రుక్మిణిని ఎత్తుకుపోయినట్లు ఆ చిలకను ఎత్తుకుపోవాలనిపించింది.

ఇంతలో గతుకుల్లోపడి ఎడ్లబండి ఎగిరిపడింది. చిలకమ్మ ఎగిరిపడి అతని ఒళ్లోపడింది. అతనామైకంలో ఉండగా ఆ దృశ్యం పోలయ్య దృష్టిలోపడింది.

పోలయ్య, పగ్గాలుపట్టి ఎడ్లను అదుపుచేస్తూ "బాబుగారూ! ఎట్లా ఉంది సవారీ!" అని అడిగాడు. అతనే ఉద్దేశంతో అడిగాడో తెలియక తికమకపడ్డ శ్రీధర్ "బాగుంది" అని మాత్రం అన్నాడు.

"నన్నడిగితే పడుచు జంటల పెయానానికి ఎడ్లబండిని మించింది మరోటి లేదు. ఆ మజానే ఏరుగా ఉంటది. ఈ ఇసయం మీ పట్నపోళ్ళకు తెలీదు" అన్నాడు పోలయ్య. అది నిజమేననిపించింది శ్రీధర్‌కి.

అంతలో మరో కుదుపునకు ఈసారి శ్రీధర్ వచ్చి చిలకమ్మమీద పడ్డాడు.

చిలకమ్మ అందంగా సిగ్గుపడుతూ "గట్టిగా పట్టుకోండి బాబూ!" అంది. "నిన్నా!" అని అడగబోయి తమాయించుకున్నాడు శ్రీధర్.

"మీ అమ్మాయిగారికి పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి. మరి నీ పెళ్ళెప్పుడు" చనువుగా అడిగాడు శ్రీధర్.

చిలకమ్మ బుగ్గలు ఎరుపెక్కాయి. "నచ్చినోడు దొరికినప్పుడు" అంది.

"నన్ను చేసుకుంటావా?" అని అడగాలనిపించింది శ్రీధర్‌కి. తమాయించుకున్నాడు.

"ఈ అమ్మాయి పోలయ్య కూతురు కాకుండా, జానకి రామయ్యగారి కూతురైతే ఎంత బావుణ్ణు" అనుకున్నాడు శ్రీధర్.

అంతలో బండి ఒక ఇంటిముందు ఆగింది. చిలకమ్మ చలాకీగా క్రిందకు దూకి, శ్రీధర్ దిగడానికి ఎత్తుపీట వేసింది. అతను దిగడానికి చేయి ఊతం ఇచ్చింది. శ్రీధర్ క్రిందకి దిగగానే "అమ్మాయిగారికి మీ గురించి చెప్పాలి" అని లోపలకు తుర్రుమంది. శ్రీధర్‌కి నిరాశగా అనిపించింది.

క్రిందకు దిగిన శ్రీధర్ ఆ ఇంటివంక చూసాడు. విశాలమైన పెంకుటిల్లు అది. చుట్టూ ప్రహరీ ఉంది. పోలయ్య గేటు తీసి "రండిబాబుగారూ!" అని శ్రీధర్‌ని లోనికి ఆహ్వానించాడు.

అంతలో సుమారు అరవై ఏళ్ళ వయసున్న వ్యక్తి బయటకు వచ్చాడు. పంచెకట్టు...పర్సనాలిటీ..అచ్చం ఎస్వీరంగారావులా ఉన్నాడు. అతనే జానకిరామయ్య అని ఊహించాడు శ్రీధర్. అతను శ్రీధర్ వంక చూస్తూ "రాబాబూ! ప్రయాణం బాగా జరిగిందా? మా పోలి

---

జీరోసైజ్ భామ కరీనా కపూర్ తన పర్సనాలిటీని అలాగే కాపాడుకునేందుకు డైట్ విషయంలో చాలా జాగ్రత్తగా వుంటోంది. అయితే ఎంత వారలైనా...అన్నట్టు కరీనా కూడా హైదరాబాదీ బిర్యానీకి దాసోహమైపోయిందిట ఈమధ్య. 'గోల్‌మాల్-3' షూటింగ్ సందర్భంగా హైదరాబాదులో కొన్ని రోజులున్న కరీనా- సాయంత్రం పూట అలా అలా నగరంలో షికారు చేస్తూ డిన్నర్‌గా హైదరాబాదీ స్పెషల్ బిర్యానీని ఎంచక్కా లాగించేసిందిట. 'డైటింగ్ చేస్తున్నా కూడా ఎప్పుడైనా కాస్త రుచికరమైన ఇలాంటి వంటకాల్ని తింటే ఏం కాదు' అంటూ తనకి తనే నచ్చచెప్పుకుంది కరీనా. అవును మరి, ఇంత సంపాదించుకుని ఏం లాభం కదా!



## ఒక్కసారికేగా...పర్లేదు

గాడు సరిగా తెచ్చాడా? అసలే ఎడ్లబండి ప్రయాణం అలవాటు లేదనుకుంటాను" అన్నాడు.

"అంత ఇబ్బందిపడలేదు" చెప్పాడు శ్రీధర్.

శ్రీధర్ కాళ్ళు కడుక్కోవడానికి అతనే స్వయంగా చెంబుతో నీళ్ళు అందించాడు.

"అయ్యో! మీకెందుకు శ్రమ?" అన్నాడు శ్రీధర్.

"అదృష్టం కలిసి వస్తే కాబోయే అల్లుడివి. ఆ మాత్రం గౌరవించడం నా ధర్మం" అన్నాడు జానకి రామయ్య. అతని పెద్దమనసుకి ముగ్ధుడయ్యాడు శ్రీధర్.

అంతలో ఒక చిన్నపాప వచ్చి శ్రీధర్‌కి టవల్ అందించింది. "మా పెద్దమ్మాయి కూతురు" చెప్పాడు జానకి రామయ్య. "నమస్తే" అంది పాప ముద్దుముద్దుగా.

పేరుకు పెంకుటిల్లే అయినా లోపల అధునాతనంగా ఉంది. సోఫాలో కూర్చోబెట్టారు శ్రీధర్‌ని. జానకిరామయ్య తన భార్యని, పెద్దకూతుర్ని, అల్లుడ్ని పరిచయం చేసాడు. పెద్దల్లుడు వ్యవసాయం చూసుకుంటున్నట్లు మాటల్లో తెలిసింది.

"పెద్దమ్మాయి పెద్దగా చదువుకోలేదు బాబూ! అందుకే రైతుకిచ్చి పెళ్ళిచేసాను. చిన్నమ్మాయి పట్నంలో డిగ్రీ చదివింది. ఉద్యోగస్తుడు, భర్తగా కావాలని సరదాపడింది. అందుకే శాస్త్రిగారికి చెప్పాను. మీరొచ్చారు. ఆ పైన దైవానుగ్రహం" అన్నాడు జానకిరామయ్య.

పది నిముషాల్లో ఫలహారాలు వచ్చాయి. అయితే శ్రీధర్ మనసు మాత్రం అక్కడలేదు. చిలకమ్మ ఎక్కడైనా కనిపిస్తుందేమోనని చూడసాగాడు. అయితే ఆ అమ్మాయి జాడ కానరాలేదు. శ్రీధర్‌కి, జానకిరామయ్యగారి కూతుర్ని చూడబుద్ధి కాలేదు. చిలకమ్మను చూసాక ఇంకెవరూ నచ్చరని మనసు తేల్చిపారేసింది.

శ్రీధర్‌కి ఎప్పుడెప్పుడు అక్కడ నుంచి బయటపడదామా? అని ఉంది. కానీ అమ్మాయిని చూడకుండా వెళ్ళడం పద్ధతిగా ఉండదని ఆగాడు.

అంతలో సెల్ మోగింది.

'ఒక్క నిముషం" అని శ్రీధర్ బయటకు నడిచాడు. తండ్రి నుంచి వచ్చిందా ఫోన్ కాల్.

"అమ్మాయిని చూసావా! ఎలా ఉంది?" అడిగాడు శంకర్రావు.

"నాన్నా! అమ్మాయినింకా చూడలేదు. ఈలోపు ఇంకో అమ్మాయిని చూసాను. సూపర్‌గా ఉంది. అయితే వచ్చిన చిక్కేమిటంటే ఆ పిల్ల పాలేరు కూతురు. ఏం చేయాలో పాలుపోవడం లేదు" చెప్పాడు శ్రీధర్.

ఆ మాట విన్నంతనే శంకర్రావుకి కోపం నషాళానికి అంటింది. "ఒరేయ్ శ్రీధర్! అసలు నీకు బుద్ధి ఉందా? నీవు ఏ పనిమీద వెళ్ళావు? ఏం చేస్తున్నావు? వెధవ్వేషాలు వేయకుండా ఆ అమ్మాయిని చూసి బుద్ధిగా వచ్చేయి. పెద్దమనిషి తరహాగా ఉంటుంది" మందలించాడు తండ్రి. శ్రీధర్‌కి ఉసూరుమనిపించింది.

చిన్నబోయిన ముఖంతో లోనికి నడిచాడు. "అయిదు నిమిషాల్లో అమ్మాయి వచ్చేస్తుంది" చెప్పాడు జానకిరామయ్య. ఆ అమ్మాయిని చూడ్డానికి శ్రీధర్ తొందరపడ లేదు. ఆ అమ్మాయితోపాటు చిలకమ్మ కూడా వస్తుందేమోనని ఆత్రుతపడసాగాడు.

చెప్పినట్లుగానే అయిదు నిముషాల్లో వచ్చింది పెళ్ళికూతురు. తలదించుకుని ఉండటంతో ఆ అమ్మాయిని సరిగా చూడలేకపోయాడు శ్రీధర్. అతనూహించినట్లు చిలకమ్మా ఎక్కడా కనిపించలేదు.

"అంత సిగ్గయితే ఎలాగమ్మా! తలపైకెత్తు! అబ్బాయి చూడాలి కదా!" చిన్నగా మందలించాడు జానకిరామయ్య.

పెళ్ళికూతురు మెల్లగా తలెత్తింది. అయిష్టంగానే ఆ అమ్మాయి వంక చూసిన శ్రీధర్ కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. గుండె లయ తప్పింది. ఆ అమ్మాయి ఎవరోకాదు, తనను రిసీవ్ చేసుకోవడానికి స్టేషన్‌కొచ్చిన చిలకమ్మ. కొద్దిపాటి అలంకరణతో అపరంజి బొమ్మలా మెరిసిపోతున్నది. 'అమ్మపిల్ల! ఎంత నాటకం ఆడింది' అనుకున్నాడు శ్రీధర్. అతనికి ఆనందానికి అవధుల్లేవు.

అతని వదనంలోని సంతోషాన్ని పసిగట్టిన శ్రీలేఖ చిన్నగా నవ్వింది. "అమ్మాయిని ఏమైనా అడుగుతావా బాబూ!" అడిగింది శ్రీలేఖ తల్లి.

"కొంచెం ఒంటరిగా మాట్లాడాలి" నసిగాడు శ్రీధర్. "దానికేముంది బాబూ! అమ్మా శ్రీ! అబ్బాయిని తోటలోకి తీసుకువెళ్ళు" పురమాయించాడు జానకిరామయ్య.

"రండి" వెనక్కు తిరిగింది శ్రీలేఖ. ఆ అమ్మాయి వాలుజడ మరోసారి శ్రీధర్‌ని ముగ్ధుణ్ణి చేసింది.

శ్రీలేఖ, శ్రీధర్‌ని జామచెట్టు దగ్గరకు తీసుకువెళ్ళింది. రెండు క్షణాలు ఇద్దరి మధ్యా మాటలు లేవు. తరువాత శ్రీలేఖ నోరుతెరిచింది.

"మీరు అందరితో సరదాగా ఉంటారని, ఆటపటిస్తుంటారని శాస్త్రిగారు చెప్పారు. అందుకే సరదాగా మిమ్మల్ని ఆటపట్టించడానికి చిలకమ్మ వేషం వేసాను. తప్పయితే క్షమించండి" అంది శ్రీలేఖ.

"నీకో నిజం చెప్పనా? అందరినీ ఆటపట్టించీ పట్టించీ బోర్ కొట్టేసింది. నన్ను ఆటపట్టించే మనిషి కోసం ఎదురుచూస్తుండగానే నీవు తారసపడ్డావు. అదృష్టవంతుడ్ని. ఈ చిలకమ్మను వదిలేదు లేదు" శ్రీధర్, శ్రీలేఖ చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. అందంగా సిగ్గుపడింది శ్రీలేఖ.

చేయి, చేయి పట్టుకుని చిరునవ్వులు చిందిస్తూ లోనికి అడుగుపెట్టిన వారిద్దరినీ చూసి పెద్దలు ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు.

○



## మల్లిక డిమాండ్

బాలీవుడ్ సెక్సీ స్టార్ మల్లికా శరావత్ ఒకటి రెండు హాలీవుడ్ చిత్రాల్లోనూ నటించడం వల్ల ఇంటర్నేషనల్‌గా కూడా పాపులారిటీ సంపాదించుకుంది. అందుకనే కాబోలు- ఈమధ్య ఓ నగల కంపెనీ వాళ్లు తమ సంస్థకి పబ్లిసిటీ చేయమని అడిగితే ఏకంగా 10 కోట్లు డిమాండ్ చేసిందిట మల్లిక. అంతే, ఉలిక్కి పడిన ఆ సంస్థ వాళ్లు మల్లికకు యాడ్స్‌కోసం అంత పెద్ద మొత్తం సమర్పించుకుంటే- తమ వ్యాపారం ఎంతవరకూ గిట్టుబాటుగా మారుతుందా అని లెక్కలేసుకుని ఏ సంగతీ తర్వాత చెబుతామన్నారట.